ప్రజాహితమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

గుంతకల్లుటౌన్: ప్రజాసంక్షేమ సారథి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనే ధ్యేయంగా..ప్రజాహితమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. వైవీఆర్ పార్టీ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణుల నడుమ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. వైవీఆర్ మాట్లాడుతూ విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయాలను చేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తమదేనన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ఐదేళ్ల పాటు జనరంజక పాలన అందించి మానవత్వం కలిగిన ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రజల మన్ననలను పొందారన్నారు. అలవికాని హామీలతోనే గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల పాలనలోనే ప్రజలను నట్టేట ముంచిందన్నారు. కూటమి పార్టీలిచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని వైవీఆర్ వెల్లడించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎస్సీసెల్ జోనల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, పట్టణ, మండల అధ్యక్షులు ఖలీల్, రాము, కౌన్సిలర్లు నీలావతి, లింగన్న, సుమోబాషా, కోఆప్షన్ సభ్యుడు ఫ్లయింగ్ మాబు, నూర్‌నిజామి, అనుబంధ విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు బాసిద్, మోతేమస్తాన్, అంజి, రంగనాయకులు, హాజీ, బాబురావు, నారప్ప, షాబుద్దీన్, సూర్యరెడ్డి, నాయకులు తిక్కస్వామి, దశరథరెడ్డి, పెయింటర్ హరి, గోవింద్‌నాయక్, హనుమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహానికి నివాళులు..

పార్టీ ఆవిర్భావం సందర్భంగా మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వరబాబు, సీనియర్ నాయకులు రామలింగప్ప, మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వైవీఆర్, నాయకులు



బీకేఎస్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శైలజానాథ్, నేతలు



శింగనమలలో కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు, నాయకులు

తాడిపత్రిటౌన్: పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ పని చేస్తోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్‌రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలత, మైనార్టీ నాయకుడు ఫయాజ్‌భాషా ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద దివంగతనే సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిందన్నారు. నాడు- నేడు కార్యక్రమాలతో విద్య వైద్యరంగంలో కనీవినీ ఎరుగని మార్పులు తీసుకొచ్చిందన్నారు. కూటవి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడం ప్రజల పట్ల వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు కౌన్సలర్ రఫీ, జెడ్పీటీసీ రమణమ్మ, నాయకులు రాంశేఖర్, జగ్రూ, రామాంజి, బయన్న, షేక్షావలి, బాబా, చెన్నారెడ్డి, పల్లె నాగేశ్వరరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ఓబుళరెడ్డి, కొపా శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, లక్ష్మీరంగయ్య, తిమ్మాపురం చంద్ర, మోహన్‌నాయుడు, రవిప్రసాద్‌రెడ్డి, వేమనాథరెడ్డి, రఘునాథరెడ్డి రామ్మూర్తిరెడ్డి, రామిరెడ్డి, అమర్‌నాథరెడ్డి, యోగేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి, గంగిరెడ్డి, రంగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ, మండల కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, గంగరాజు, మాజీ కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, వ్యవసాయ విభాగం జిల్లా నేత మల్లయ్యయాదవ్, జిల్లా నాయకులు గురు ప్రసాద్ యాదవ్, సుభాష్‌రెడ్డి, రంగస్వామి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ప్రవీణ్‌కుమార్‌యాదవ్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం యువత పోరు కార్యక్రమానికి అనంతపురం తరలివెళ్లారు. క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బింగి కిరణ్‌బాబు, కౌన్సిలర్లు నజీర్, వరదరాజులు, కేవీ రమణ, ఫరూక్, మైనార్టీ నాయకులు ఫయాజ్, రవూఫ్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, శంకర్‌రెడ్డి, హరి, పవన్, నారాయణస్వామి, రామరంగారెడ్డి, జీపు రమణ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు



తాడిపత్రిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలత

వైఎస్సార్‌సీపీకి దేశంలోనే విశిష్ట గుర్తింపు

- మాజీ మంత్రి శైలజానాథ్

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీకి దేశ రాజకీయాల్లోనే విశిష్ట గుర్తింపు ఉందని మాజీ మంత్రి శైలజానాథ్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలకేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నాయి. ముందుగా శైలజానాథ్ నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో తమ పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. 15 ఏళ్ల నుంచి వైఎస్సార్‌సీపీ ప్రజల అభ్యున్నతి కోసం నిత్యం పని చేస్తోందన్నారు. జెడ్పీటీసీ భాస్కర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, సొసైటీ మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, నాయకులు పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, నందినేని మల్లికార్జున, సాకే నారాయణస్వామి, ముసలన్న, బయపరెడ్డి, ముత్యాల శీన చంద్రమోహన్, కాటమయ్య, సాయి, రామ్మోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు కార్యకర్తుల పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పేదల పక్షం

శింగనమల: వైఎస్సార్‌సీపీ పేదల పక్షపాతి అని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజినేయులు అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం శింగనమలలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. నాయకులతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ తమ పార్టీ ఒకరితో మొదలై నేడు కోట్లమంది ప్రజల అభిమానం చూరగొందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు కనీవినీ ఎరుగని సంక్షేమం, అభివృద్ధిని అందించారన్నారు. కూటమి ప్రభుత్వం 9 నెలలకే ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందన్నారు. నాయకులు, కార్యకర్తలం అందరం కలిసికట్టుగా అధికార పక్షం తప్పులను నిలదీద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎస్వీ నారాయణ, నాయకులు గురుమూర్తిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, ఆలీ బాషా, శ్రీకాంత్‌రెడ్డి, బెస్త వెంకటనారాయణ, బెస్త ప్రసాద్, నవీన్‌కుమార్, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరమణ, ఎల్.రాజు, రంగస్వామి, నాగవర్ధన్‌రెడ్డి, నాగార్జున, అబ్దుల్లా, శ్రీనివాసులు నాయక్, బెస్త గోపాలు, వెంకటప్ప, ఆదిశేషు, నాగర్జున తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి



శింగనమల చెరువులో చేపపిల్లలు వదులుతున్న అధికారులు

శింగనమల: చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పక్కీరప్ప , తహసీల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. బుధవారం శింగనమల రంగరాయుల చెరువులో సీడ్ స్టాకింగ్ కమిటీ ఆధ్వర్యంలో 40 శాతం సబ్సిడీపై 2.77 లక్షల చేపపిల్లలను వదిలారు. చెరువులో నీరు సమృద్ధిగా ఉందని, కలిసికట్టుగా చేపలను పెంపకం చేపట్టాలని వారు మత్స్యకారులకు సూచించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సహకార సంఘం ప్రెసిడెంట్ బెస్త వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద చేపల పెంపకానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చిక్కవడియార్ చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా డీడీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం కిందద 40 శాతం సబ్సిడీతో 1.46 వేల చేప పిల్లలు వదిలామన్నారు. ప్రస్తుతం వీటి విలువ 4.40 లక్షలని, 6 నెలల తర్వాత వీటి విలువ రూ.కోటి అవుతుందన్నారు. బీకేఎస్ మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీఓ సాల్మాన్, ఎంపీపీ సునీత, మత్స్యకార సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నగేష్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పక్కీరయ్య, సెక్రటరీ శ్రీనివాసులు, వీఆర్‌ఓ సుబ్రమణ్యం తదతరులు పాల్గొన్నారు.

సూక్ష్మ పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి

గార్లదిన్నె: ప్రతి ఒక్కరూ సూక్ష్మ పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలని ఐజీడీ జిల్లా కోఆర్డినేటర్ దరగయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్(ఐజీడీ) ఆధ్వర్యంలో ఐటీసీ సహకారంతో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా పోషణ మేళా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆహారపు అలవాట్లపై ఉపాధ్యాయులకు క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా శంక రమ్య, ఐజీడీ సిబ్బంది పాల్గొన్నారు.

యువత పోరుకు తరలిన పార్టీ శ్రేణులు



యువత పోరుకు తరలివెళ్తున్న వైవీఆర్, నాయకులు



పామిడి నుంచి తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు



పెద్దవడుగూరు నుంచి తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



యువతపోరు కార్యక్రమానికి తరలివెళ్తున్న ఫయాజ్‌బాషా, నాయకులు

గుంతకల్లుటౌన్: విద్యార్థులు, నిరుద్యోగులను వంచిస్తున్న ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంపై అనంతపురంలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన యువతపోరు కార్యక్రమానికి ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బుధవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాల అనంతరం అనేక కార్లు, ద్విచక్రవాహనాల్లో వందలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పామిడి: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలో జరిగిన యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. పార్టీ పట్టణ, రూరల్ కన్వీనర్లు నాగూరు ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్ సారథ్యంలో మండలవ్యాప్తంగా గల పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు వాహనాల్లో బయలుదేరారు. ముందుగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, హరి తదితరులు ఉన్నారు.

పెద్దవడుగూరు: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలో జరిగిన యువత పోరు కార్యక్రమానికి ఆ పార్టీ నాయకులు పెద్దవడుగూరు, యాడికి మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.

తాడిపత్రిటౌన్: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురంలో జరిగిన యువత పోరు కార్యక్రమానికి పట్టణంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిలువునా మోసగించిందన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

క్లుప్తంగా

మాజీ ఎమ్మెల్యేను కలిసిన రేవతి



కేతిరెడ్డి పెద్దారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవతి

తాడిపత్రిటౌన్: వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షురాలు రేవతి బుధవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలిగా నియమించడంపై ఆమె మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

భూముల పరిశీలన



గడ్డంవారిపల్లిలో భూములను పరిశీలిస్తున్న ఎస్‌డీసీ నాగేంద్ర, ఆర్డీఓ కేశవనాయుడు

యల్లనూరు: గడ్డంవారిపల్లి చెరువు కింద నీటి లీకేజీ అవుతూ పంటలు పండక ఇబ్బందులు పడుతున్న రైతుల భూములను బుధవారం కడప స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగేంద్ర(భూసేకరణ), అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు పంటలు పండక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 20 మంది రైతులకు చెందిన 86 ఎకరాలు భూముల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు తెలిపారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజా, ఆర్‌ఐ నారాయణమ్మ, వీఆర్వోలు మన్మధరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆస్పత్రుల తనిఖీ

తాడిపత్రి రూరల్: పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను బుధవారం డీఎంహెచ్‌ఓ ఈబీ దేవి తనిఖీ చేశారు. పట్టణంలోని స్కానింగ్ సెంటర్లు, ఫిజియోథెరఫీ సెంటర్లను సౌకర్యాలను పరిశీలించారు. రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో వాటిలో మౌలిక వసతులపై డీఎంహెచ్‌ఓ ఆరా తీశారు.

సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా రోహినాథ్

శింగనమల: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్‌గా బుధవారం డాక్టర్ రోహినాథ్ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తామన్నారు. అనంతరం సూపరింటెండెంట్‌కు డాక్టర్లు, వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం



కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే ఉద్యోగులు

గుంతకల్లు: నిత్యం పనిలో నిమగ్నమయ్యే ఉద్యోగులు ధ్యానంతో దూరం మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునని డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డీపీఓ క్యాపిల్ ఆరోరా సూచించారు. స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నాలుగు రోజు బుధవారం రైల్వే ఉద్యోగుల కోసం ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ధ్యానం, బ్రీత్ వర్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కర్నూలుకు చెందిన శిక్షకురాలు మమత తెలియజేశారు. రోజూ క్రమం తప్పకుండా ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు చెంచురెడ్డి, ఆర్.రాజేష్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్‌ను కొనసాగిస్తే జైలుకు పంపుతాం

యల్లనూరు: గ్రామాల్లో ఫ్యాక్షన్‌ను కొనసాగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని జైలుకు పంపుతామని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు హెచ్చరించారు. బుధవారం మండలంలోని వాసాపురం, వెన్నపూసపల్లి గ్రామాల్లో డీఎస్పీ పర్యటించారు. ఈసందర్భంగా ఫ్యాక్షన్ గ్రామాలు ఎప్పటికీ ప్రశాంతంగా ఉండాలన్నారు. అలాగే ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. అలాగే చిన్నపాటి సమస్యలకు రాజకీయ రంగు చల్లి సమస్యను పెద్దవి చేసినా, సమస్యలు సృష్టించినా, ప్రోత్సహించినా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నపాటి గొడవలు కూడా తలెత్తకుండా చూడాలని పుట్లూరు సీఐ సత్యబాబును హెచ్చరించారు. అనంతరం యల్లనూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులపై సీఐని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాలు, గ్రామాల్లో పోలీసులు నిరంతర నిఘా పెట్టాలని సీఐను ఆదేశించారు. ఆయన వెంట పుట్లూరు ఎస్‌ఐ నరసింహం, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

గుత్తి: స్థానిక వక్కలకుంట సమీపంలో ఉన్న హిందూ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వక్కలకుంట కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియాకు విన్నవించారు. వక్కల కుంట కాలనీవాసులు సునీల్ కుమార్, చంద్ర, రాజేష్, గంగాధర్, శ్రీరాములు తదితరులు కమిషనర్‌కు బుధవారం వినతిపత్రం విన్నవించారు. శ్మశాన వాటికలో కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

గుత్తి: పట్టణంలోని దాసరి కాలనీలో బుధవారం ఐద్వా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంచి పెట్టి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి రేణుకమ్మ, జిల్లా కమిటీ సభ్యులు రేవతి, కవిత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఉత్సవాలు ప్రారంభం

గుత్తి రూరల్: చెర్లోపల్లి శివారులో కొండపై వెలసిన లక్ష్మీచెన్నకేశవ స్వామి ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులుస్వామి పల్లకీసేవతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామికి వేకువజాము నుంచి అర్చన, అభిషేకాలు, కుంకుమార్చన, మహా మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు చేశారు.

ఈ–క్రాప్ జాబితా ప్రదర్శన

గార్లదిన్నె: మండల వ్యాప్తంగా రబీలో సాగు చేసిన పంటలకు ఈ- క్రాప్ నమోదు పూర్తి చేశామని, ఈ జాబితాలను ఆయా రైతు సేవాకేంద్రాల్లో ప్రదర్శించినట్లు ఏఓ సోమశేఖర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 4242.98 ఎకరాలకు గాను 1,667 మంది రైతులకు ఈ క్రాప్ పంట నమోదు చేశామన్నారు. ఈనెల 15లోపు రైతులకు ఏమైన సందేహాలు ఉంటే రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈనెల 22న తుది జాబితా ప్రదర్శిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

గుత్తి రూరల్: కరిడికొండ గ్రామ శివారులో 44వ నంబర్ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. ఊబిచెర్ల గ్రామానికి చెందిన రంగస్వామి బైక్‌పై గుత్తిలో పని ముగించుకుని స్వగ్రామానికి బయలుదేరాడు. గ్రామ శివారులో ధాబా ఎదురుగా డ్రైవర్ ఒక్కసారిగా బస్సును రోడ్డుపైకి తిప్పడంతో బైక్ బస్సును ఢీకొంది. ఘటనలో తీవ్రంగా గాయపడిన రంగస్వామిని స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు అనంతపుర తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యటన

పామిడి: పీ కొండాపురం ఎస్సీకాలనీలో బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పర్యటించారు. జిల్లా కలెక్టర్ ఫోన్ ఇన్ ప్రోగ్రామ్‌లో పీ కొండాపురం ఎస్సీ కాలనీవాసులు కాలనీలో ఫ్లోరైడ్ సమస్యను విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రెహానా వసీం ఆధ్వర్యంలో సిబ్బంది తాగునీటి నమూనాలను సేకరించారు. ప్రస్తుతం కాలనీకి పెన్నానది నుంచి సరఫరా అవుతున్న నీరు తాగడానికి ఎటువంటి ఇబ్బంది లేదని డీఈఈ పేర్కొన్నారు ఈ మేరకు నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఈసందర్భంగా ఆమె తెలిపారు.

నాటుసారా స్వాధీనం

బుక్కరాయసముద్రం: శింగనమల మండలం నాగులగుడ్డం తండాలో బుధవారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరిబాయి ఇంటి వద్ద 14 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అన్నపూర్ణ తెలిపారు. కార్యక్రమంలో బీకేఎస్ సీఐ నాగసునీత, ఎస్ఐ హరిక్రిష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి పూజ

పెద్దవడుగూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులు సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఎంఈఓలు రాముడు, గురుప్రసాద్ మాట్లాడుతూ పరీక్షల భయం వీడి ప్రశాంతంగా రాయాలన్నారు. దాదాపు 300 మంది విద్యార్థులకు తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు.

ధ్వజ స్తంభం వితరణ

పామిడి: పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రమైన భోగేశ్వరాలయానికి నూతన దారు ధ్వజస్తంభాన్ని గుంతకల్లు వాసులు నామ జ్ఞానేశ్వరి (పామిడి కాసంశెట్టి గోపాలకృష్ణ కుమార్తె), రమేష్‌గుప్తా దంపతులు వితరణ చేశారు. బుధవారం బ్రెజిల్ నుంచి తెప్పించిన దుంగను ఆలయానికి చేర్చారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దేవగుడి రామేశ్వరశర్మ, ఆలయ అర్చకులు చంద్రమౌళి శర్మ, అనిల్‌కుమార్ దాతలను అభినందించారు.

సామాజిక తనిఖీపై గ్రామసభ

పుట్లూరు: కందికాపుల గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై బుధవారం సర్పంచ్ రామయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీలో వెల్లడైన అంశాలను తనిఖీ బృందం సభ్యులు వెల్లడించారు.

అధ్యాపకుడికి సన్మానం

గుంతకల్లు రూరల్: జాతీయ స్థాయి సెమినార్‌లో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న అధ్యాపకుడిని బుధవారం శ్రీశంకరానంద గిరీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపాల్ ఘనంగా సత్కరించారు. కళాశాల మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి అయిన అధ్యాపకుడు డాక్టర్ వరప్రసాద్ తమిళనాడు నాగర్‌కోయిల్‌లో వ్యాపార అవకాశాలు, అనుసరించాల్సిన నైపుణ్యాలు, వాటిలో ఏర్పడే సవాళ్లను ఎలా అధిగమించాలి అనే అంశంపై జరిగిన జాతీయ సెమినార్‌కు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ



మద్దిపల్లిలో నారపరెడ్డి ఇంటి వద్ద విచారణ చేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

పుట్లూరు: మద్దిపల్లి గ్రామానికి చెందిన నారపరెడ్డి అనే వ్యక్తిపై మంగళవారం పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం విదితమే. నారాయణపల్లికి చెందిన పర్వతాలు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో నమోదైన కేసుపై బుధవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించారు. నారపరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. ఈయన వెంట సీఐ సత్యబాబు, సిబ్బంది ఉన్నారు.

గ్రానైట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం

సాక్షి, అమరావతి: గ్రానైట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నేతృత్వంలోని గ్రానైట్ వ్యాపారుల బృందం సచివాలయంలోని మంత్రి కొండపల్లిని కలిసి గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలపై విన్నవించారు. విద్యుత్ చార్జీల తగ్గింపు, రాయల్టీ ఫీజు, సహా వివిధ రకాల పన్నులను తగ్గించాలని లేదంటే రాష్ట్రంలో ఈ రంగం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేబినెట్ సహచరుల దృష్టికి తీసుకెళ్లి తమను ఆదుకోవాలని వారు కోరారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గ్రానైట్ వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.